# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023
VIKARABAD
పేజీలు : 12
PAGES


ఆనంద్‌ను గెలిపించి కానుక ఇస్తే.. రైల్వే బ్రిడ్జి పూర్తి చేసి కానుకగా ఇస్తాం

వికారాబాద్‌కు మెడికల్ కాలేజ్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది

మర్పల్లి రోడ్డుకు రూ. 12 కోట్లు మంజూరు చేస్తాం

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

వికారాబాద్ మున్సిపాలిటీలో రూ.173 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బహిరంగ సభలో మాట్లాడుతున్న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్



బహిరంగ సభకు హాజరైన జనం



కళాకారిణి ఆటపాట..

## వికారాబాద్‌లో..

సెంటర్ స్ప్రెడ్‌లో..

# ఐటీ హబ్

మరోసారి బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తెస్తే వికారాబాద్‌లో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం వికారాబాద్ మున్సిపాలిటీలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేశ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, కాలె యాదయ్యతో కలిసి రూ.173 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించి మాకు కానుకగా ఇస్తే, 12-18 నెలల్లో వికారాబాద్ పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి మీకు కానుకగా ఇస్తామన్నారు. వికారాబాద్‌కు ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈ ప్రాంతవాసుల దశాబ్దాల కల అయిన వికారాబాద్ జిల్లాను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మర్పల్లి-మోమిన్‌పేట రోడ్డుకు రూ.12 కోట్లను మంజూరు చేస్తామన్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా వికారాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ పెట్టాలనే ఆలోచన కాంగ్రెస్ నేతలకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా మెతుకు ఆనంద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీని తేవడంతోపాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నారని అభినందించారు. మరోసారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టి అభివృద్ధిని స్వాగతించాలని పిలుపునిచ్చారు. -వికారాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ)



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, రోహిత్‌రెడ్డి, కాలె యాదయ్య, బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రదపటేల్

# కల్వకుర్తి కాంగ్రెస్‌పై 'కసిరెడ్డి' పంజా

- నియోజకవర్గంలో నిట్టనిలువున చీలిన పార్టీ శ్రేణులు
- ప్యారాచూట్ నేతకు టికెటిస్తే ఊరుకునేది లేదంటున్న సుంకిరెడ్డి వర్గం
- ఏడాదిన్నరగా పార్టీని కాపాడుకుంటూ వచ్చిందెవరని ప్రశ్న
- నాలుగు మండలాల్లో విస్తృతంగా సమావేశాల నిర్వహణ

8

బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వని నేతలను మాత్రమే నమ్ముకొని మనుగడ సాధిస్తున్న కాంగ్రెస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. తాజాగా కల్వకుర్తి కాంగ్రెస్‌లో వర్గపోరు రాజుకున్నది. నియోజకవర్గంలో గత ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరిస్తున్న ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి టికెట్ ఖరారవుతుందనే ఆశతో పార్టీ శ్రేణులు ఉన్నాయి. కానీ రాత్రికి రాత్రే బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌లోకి రావడంతో పార్టీలో చీలికలు మొదలయ్యాయి. పార్టీని నమ్ముకున్న వారిని కాదని, రాత్రికి రాత్రే కండువా మార్చిన వారి చేతిలో టికెట్ పెట్టే దుస్థితిని ఆ పార్టీ నేతలే ఎండగడుతున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వర్గం నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున సమావేశాలు నిర్వహిస్తున్నాయి. -సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ)/ఆమనగల్లు



సమావేశం నిర్వహిస్తున్న సుంకిరెడ్డి

## 'ముఖ్యమంత్రి అల్పాహారం'..

# నేడే శ్రీకారం

నేడు 'రావిర్యాల' ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించనున్న మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి

తాండూరులోని ప్రభుత్వ పాఠశాలలో మంత్రి మహేందర్‌రెడ్డి..

8

జిల్లాలో 91,494 మంది విద్యార్థులకు ప్రయోజనం